www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 20 మే 2025

5

చిత్తూరు

రేపు కుప్పంలో సిఎం పర్యటన

హెలిపాడ్, ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

హెలిపాడ్ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్, గుడిపల్లి: ఈనెల 21న కుప్పంలో ప్రసిద్ధిగాంచిన అత్యంత వైభవంగా నిర్వహించే తిరుపతి ప్రసన్న గంగమాంబ గంగ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి పరిశీలించారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్ఎల్)లో భాగంగా గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ గ్రౌండ్‌లో హెలిపాడ్ బ్యారికేటింగ్ ఏర్పాటు, గ్రౌండ్‌లో శానిటేషన్ నిర్వహణ, సంబంధిత అంశాలపై చర్చించారు. అనంతరం పాతపేటలో వెలసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయం వద్ద అమ్మ వారికి ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్ ఏర్పాట్ల పై ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పిలు ఆలయ చైర్మన్ రవిచంద్రబాబుతో చర్చించారు. కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిస్టిక్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు, ఏఆర్ డిఎస్‌పి మహబూబ్ బాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

చర్చలు విఫలం..

డీఈఓ కార్యాలయ ముట్టడి యధాతథం

డీఈవో కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తున్న ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక (ఫ్యాప్టో) నాయకులు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఉపాధ్యాయుల బదిలీల నిబంధనలు సవరించాలంటూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఈనెల 21వ తేదీ డీఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ మేరకు సోమవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్‌తో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకుల చర్చలు విఫలం కావడంతో డీఈవో కార్యాలయం ముట్టడిని యధాతధంగా కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. చిత్తూరు జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు 21న డీఈఓ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చాయి. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులను పెద్ద సంఖ్యలో డీఈవో కార్యాలయం ముట్టడికి సన్నద్ధం చేస్తున్నారు.

ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్న డిమాండ్స్

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్యావ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం 117 జీవో రద్దు పేరుతో గతంలో ఆరుగా ఉన్న పాఠశాలలను తొమ్మిది రకాలుగా విభజించింది. ఈ జీవో ఫలితంగా పాఠశాలలను పునర్వ్యవస్థకించడం వల్ల పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులు మిగులు, మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడల్ స్కూల్ పేరుతో తరలించడం వల్ల అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోవడంతో పాటు, చిన్న పిల్లలు కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇతర ప్రాంతాలకు చేరుకోవడం కష్టతరం కానుంది దీనిని సవరించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. బదిలీ నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ప్రతిపాదనలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. హైస్కూల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సవరించి 46 మంది విద్యార్థులకు రెండో సెక్షన్ వచ్చే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సుందరయ్య స్ఫూర్తితో

ప్రజాసమస్యలపై పోరాటం

వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

స్వాతంత్ర సమరయోధుడు ఆదర్శనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ దేశసమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మేధావి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. చిన్నతనం నుండే మనుషులంతా ఒక్కటే అని వివక్షకు వ్యతిరేకంగా తన ఇంటి నుండే ప్రయత్నం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహానేత అన్నారు. మహిళలు, యువకులు, విద్యార్థులు రైతులు కార్మికులు సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. పార్లమెంట్‌లోను అసెంబ్లీలోను ప్రజాసమస్యలపై గొంతు విప్పిన నాయకుడు అన్నారు. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే పుస్తకం రచించి ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం చేసే విధంగా అవకాశాలు ఉన్నాయని ప్రాజెక్టులు ఎక్కడెక్కడ నిర్మించాలో పుస్తకంలో రచించారని గొప్ప మేధావని తెలిపారు. ఇలాంటి గొప్ప నాయకుడిని నేటి యువతరం ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని, మతోన్మాదంకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న ప్రజాసమస్యలపై సుందరయ్య స్ఫూర్తితో సిపిఎం దశలవారి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసుబ్రమణ్యం, దాము, చిట్టెమ్మ, షకీలా తదితరులు పాల్గొన్నారు

సుందరయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నేతలు

గెస్ట్ హౌస్ ఎదుట ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి- వి కోట: మండల కేంద్రంలోని ఆర్అండ్ బి అతిథి గృహం ఎదుట ఉన్న ఆక్రమణలను పంచాయతీ సిబ్బంది సోమవారం జెసిబిల సాయంతో తొలగించారు. అతిథి గృహం ఎదుట గత కొంతకాలంగా ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రముఖులు ప్రభుత్వ అతిథి గృహానికి వచ్చినప్పుడు లోనికి వాహనాలు వెళ్లేందుకు చాలా ఇబ్బందికరంగా ఉండేది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పంచాయతీ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు నిలిపేందుకు అధికారులు, నాయకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను స్థానిక నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో తక్షణం ఆక్రమణలు తొలగించాలని పంచాయతీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సోమవారం పంచాయతీ సిబ్బంది ప్రభుత్వ అతిథి గృహం ఎదుట ఉన్న ఆక్రమణలను తొలగించి జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వినతుల వెల్లువ

పిజిఆర్ఎస్‌కు 256 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ విద్యాధరి

అలసత్వం చేయకండి: ఏఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 38 ఫిర్యాదులను ఏఎస్పీ రాజశేఖర్ రాజు, డీఎస్పీ రాంబాబు స్వీకరించారు. ప్రజల నుంచి అందిని ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం లేకుండా వాటిని సమర్థవంతంగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులకు స్పందిస్తూ బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. మొత్తం 38 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు ఇలా ఉన్నాయి చీటింగ్ 3, కుటుంబ తగాదాలు 7, వేదింపులు 5, ఇంటి తగాదాలు 4, భూ తగాదాలు 12, డబ్బు తగాదాలు 5, దారి తగాదాలు 2 ఉన్నాయి.

సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న ఏఎస్పీ రాజశేఖర్ రాజు

వేగంగా వినతుల పరిష్కారం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు ఆరు సమస్యలు అందాయి. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ 2, ప్రజారోగ్య విభాగం 2, రెవెన్యూ 1, మెప్మా1 చొప్పున మొత్తం ఆరు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎంఈ వెంకటరామి రెడ్డి

ప్రతి అర్జీ పరిష్కరించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కె. మోహన్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, విజయలక్ష్మి, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జెసి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఇందులో శాఖల వారీగా రెవెన్యూ, సర్వే శాఖకు 198, పోలీసు శాఖ 13, డిఆర్‌డిఏ 11, విద్యుత్ శాఖ 7, ఆర్ అండ్‌బి 1, పౌర సరఫరాలశాఖ 7, పశుసంవర్ధక శాఖ 2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, వాటర్ రిసోర్స్ 4, దేవదాయ శాఖ 1, విద్యాశాఖ 2, కలెక్టరేట్ ఏవో 2, డిసిసి బ్యాంక్ 1, ఎంపీడీఓ పాలసముద్రం 1, హౌసింగ్ 2 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలపై అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో వివిద శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

కనికల చెరువు ప్రాంతంలో

తిష్టవేసిన ఏనుగులు

మామిడి, టమాటా, వరి పంటలపై దాడి

ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్నమ్మగారిపల్లి, వేటూరు, పెద్దఉప్పరపల్లి, ఆవులపల్లి పంచాయతీల పరిధిలోని అటవీ సమీప ప్రాంతాలలోని మామిడి, టమాటా పంటలపై ఏనుగుల గుంపు దాడి చేసి మామిడి కొమ్మలు విరిచి వేసి టమాటా పంటను తిని, తొక్కి రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. అటవీ ప్రాంతాలలో రెండు రోజులుగా 13 ఏనుగుల గుంపు తిష్ట వేసి రాత్రి వేళల్లో అటవీ సమీప ప్రాంతాలలోని పంట పొలాలపై దాడి చేసి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఇటీవల రెండు మాసాలుగా ఈ ప్రాంతంలో ఏనుగుల సంచారం పూర్తిగా లేదు. పులిచెర్ల, కల్లూరు తదితర అటవీ ప్రాంతాలలో సంచరిస్తూ అక్కడి రైతుల పంట పొలాలపై దాడులు చేస్తూ తీవ్ర నష్టాన్ని కలిగిస్తూ వచ్చాయి. అయితే శనివారం రాత్రి సదుం మీదుగా సోమల మండలానికి అటవీ మార్గం గుండా చేరుకున్న ఏనుగుల గుంపు ఆవులపల్లి వద్ద పలువురు రైతుల పంట పొలాలపై దాడులు చేసి నష్టాన్ని కలిగించాయి. ఆదివారం రాత్రి కనికల చెరువు ప్రాంతంలో తిష్టవేసిన ఏనుగుల మంద సమీపంలోని చిట్టి అనే రైతుకు చెందిన మామిడి తోటలో విచ్చలవిడిగా తిరుగాడి కొమ్మలను విరిచివేసి కాయలను నేలపాలు చేశాయి. పురుషోత్తం అనే రైతుకు చెందిన టమాటా పంటలో సంచరించి పంట మొత్తం తొక్కి నష్టం కలిగించాయి. రాత్రి వేళల్లో మాత్రమే పంట పొలాలపై దాడులు చేస్తూ పగలు దట్టమైన అడవుల్లో తలదాచుకుంటూ ఈ ప్రాంత రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అటవీ శాఖ వారు ఏనుగుల రాకను ముందస్తుగా గుర్తించి రైతులకు సమాచారాన్ని ఇచ్చి తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే రైతులు నష్టాన్ని చవిచూసే అవకాశం ఉండేది కాదని, ఇకనైనా అటవీ శాఖ వారు ఏనుగుల కదలికలను గుర్తించి సమీప ప్రాంత ప్రజలను హెచ్చరించడం లేక ఏనుగులు ఇటువైపు రాకుండా మరొకవైపుకు తరిమి వేయడం చేయాలని రైతులు. ప్రజలు కోరుతున్నారు.

పొలంలో ఏనుగుల పాదాల గుర్తులు

ఏనుగులు విరిచిన మామిడి చెట్ల కొమ్మలు

నేడు టిడిపి నియోజకవర్గ మహానాడు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తెలుగుదేశం పార్టీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మహానాడు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం చిత్తూరు నగరపాలక పరిధిలో వార్డు స్థాయి కమిటీల ఎన్నిక చేపట్టనున్నట్లు వివరించారు. మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు పి.సునీల్ కుమార్, మారుతి ప్రసాద్ హాజరుకానునట్లు తెలిపారు. కార్యక్రమానికి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, క్లస్టర్, డివిజన్, పంచాయతీ ఇన్చార్జులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వారిని శిక్షించాలి

ఆస్పత్రుల లైసెన్సులు రద్దు చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల డిమాండ్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకురాలు షకీలా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: లింగ నిర్ధారణ చేయడం చట్టం చట్టరీత్యా నేరమని దీనిపై మహిళా సంఘం, యుటిఎఫ్, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల రంగం జిల్లా కన్వీనర్ షకీలా, మహిళా సంఘం జిల్లా నాయకురాలు చిట్టెమ్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమైనప్పటికీ సంపాదన ధ్యేయంగా నడుస్తున్న స్కానింగ్ సెంటర్లు ఇష్టారాజ్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని వీటిపై పలు రకాల అనుమానాలు ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులపై నిఘా లేకపోవడమే ప్రధాన కారణమని విమర్శించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ లింగ నిర్ధారణ చేస్తున్న సెంటర్లపై దాడులు నిర్వహించి ఓ ముఠాను అరెస్టు చేశారంటే ఏ స్థాయిలో వారి వ్యాపారం కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ప్రధానంగా చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా ప్రజల దగ్గర నుంచి డబ్బులు దండుకుంటూ వ్యాపారం చేస్తున్నారని వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. అపోలో ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో అరకొర సౌకర్యాలు ఉండడంతో ప్రైవేట్ ఆస్పత్రుల పంట పండుతున్నదని తెలిపారు. చిన్నచిన్న జబ్బులకు కూడా రకరకాల పరీక్షలు పేరుతో వేలకు వేలు డబ్బులు దండుకోవడం సారామాములుగా మారిపోయిందన్నారు. సంబంధిత వైద్య జిల్లా అధికారులు నిరంతరం బిజీబిజీగా ఉంటున్నప్పటికీ ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా ఉండకపోవడం వాలిచ్చే మామూళ్లకు అలవాటు పడి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బహిరంగ చర్చ జరుగుతోందని తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్ స్వయంగా చర్యలు తీసుకోవడాన్ని సిపిఎం అభినందిస్తున్నదని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు పర్యవేక్షణ చేసి స్కానింగ్ సెంటర్లపై, డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపులపై తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజల్లో కూడా చైతన్యవంతం తీసుకురావడానికి విస్తృతమైన ప్రచారం చేయాలని, ప్రభుత్వం కూడా విస్తృతమైన ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు.

కాలువను తొలగించారు.. నిర్మించడం మరిచారు..

ఇళ్ల ముందు నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి-పెద్దపంజాణి

మదనపల్లి- పలమనేరు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మురుగునీటి కాలువను తొలగించడంతో వర్షపునీరు ఇళ్ళ ముందు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని బసవరాజు కండ్రిగ గ్రామంలోని రహదారి పక్కనున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండేళ్ల క్రితం పలమనేరు-మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఆ సమయంలో బసవరాజు కండ్రిగ వద్ద ఉన్న బస్సు షెల్టర్, గ్రామం పేరును సూచించే సూచిక బోర్డు, రహదారి పక్కన ఉన్న మురుగునీటి కాలువను తొలగించి విస్తరణ పనులు చేశారు. అనంతరం మళ్లీ అవి ఏర్పాటు చేస్తామని అప్పుడు అధికారులు తెలియజేశారు. అయితే మురుగునీటి కాలువ కొంతమేరకు వేసి పనులను ఆపేశారు. బస్సు షెల్టర్, గ్రామం పేరును సూచించే సూచిక బోర్డును ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు వెళ్లే మార్గం లేక ఇళ్ళ ముందు నిలిచిపోతుండడంతో దోమలు వ్యాప్తి చెంది జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి కాలువ, గ్రామం పేరు గల సూచిక బోర్డు, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. జాతీయ రహదారి ఈఈ సలాం దృష్టికి, కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు తెలియజేయగా 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపినట్టు స్థానిక సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు.

22న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 22వ తేదీ చిత్తూరు గాంధీ రోడ్డులోని ఆపరేషన్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముని చంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలనైనా పరిష్కార వేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు చైర్మన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు అంజనీకుమారి, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి పాల్గొననున్నట్లు తెలిపారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి- పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి టి.మురళి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోలార్‌లోని ఆర్ఎల్ జాలప్ప ఆసుపత్రి వైద్యులచే 21వ తేదీ బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు చేస్తారని, కంటి పరీక్షలు చేసి శుక్లమునకు ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. కంటి నిపుణుల సలహాతో ఉచిత లెన్స్ కూడా అమర్చుతారని, ఆపరేషన్ల కొరకు వెళ్లిన వారికి ఆర్ఎల్. జాలప్ప ఆస్పత్రిలో ఉచితంగా చేస్తారని అని స్థానిక వైద్యాధికారి టి.మురళి తెలిపారు.

న్యాయం కోసం అంధుడి పోరాటం

కలెక్టర్ ఎదుట నిరసన

చిత్తూరు అర్బన్: ప్రభుత్వ నియామకాల ప్రక్రియలో భాగంగా ఆప్కాస్ ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల కల్పనలో మెరిట్, న్యాయాన్ని ప్రామాణికంగా చూడాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించి అభ్యర్థిని అన్యాయానికి గురి చేశారు. చిత్తూరు జిల్లాలోని ఓ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పోస్టుమార్టమ్ అసిస్టెంట్ ఉద్యోగానికి దరఖాస్తు చేసిన రామచంద్రాపురం మండలం, కూనేపల్లి గ్రామానికి చెందిన కె.రమేష్ మెరిట్ ఆధారంగా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అయితే ఇంటర్వ్యూ దశలో డిసిహెచ్ఎస్ అధికారులు కళ్ళు కనబడడం లేదనే కారణంతో ఆయనకు కేటాయించాల్సిన ఉద్యోగాన్ని ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి రద్దు చేశారు. దివ్యాంగుల కోటాలో సంబంధిత డిజబిలిటీ సర్టిఫికేట్, మెరిట్‌ను బట్టి ఆయనకు న్యాయంగా ఉద్యోగం కేటాయించాల్సి ఉన్నా అనవసరమైన కారణాలను చూపి తిరస్కరించడం అభ్యర్థి కుటుంబాన్ని తీవ్రంగా బాధించింది. ఈ క్రమంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలల సమన్వయ అధికారి తీరుపై రమేష్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. స్పందించిన కలెక్టర్ అర్హుడైన రమేష్‌కు ఉద్యోగం ఇవ్వాలంటూ డీసిహెచ్ఎస్‌కు ఆదేశాలు జారీ చేశాడు. అయినా ఇప్పటివరకు డిసిహెచ్ఎస్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో బాధితుడు రమేష్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం నిరసన తెలిపి, తనకు న్యాయం చేయాలని జెసి విద్యాధరికి వినతిపత్రం సమర్పించాడు. స్పందించిన జేసి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

రెండవ వైస్ ఎంపిపిగా అనసూయమ్మ

ఎన్నిక ధృవీకరణ పత్రం స్వీకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -తవణంపల్లి : తవణంపల్లి మండలం రెండవ వైస్ ఎంపీపీగా చెర్లో పల్లి ఎంపీటీసీ అనసూయమ్మ ఏకగ్రీ వంగా ఎన్నిక య్యారు. ఎన్నికల కమిషన్ రెండవ ఎంపీపీ స్థానానికి ఎన్నికల నిర్వహిం చేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 15 మంది ఎంపీటీసీలు ఉండగా వైసిపి కి ఎంపీటీసీలు ఎనిమిది మంది ఎన్నికలకు హాజరయ్యారు. సభ్యులు అందరూ అనసూయమ్మను వైస్ ఎంపీపీగా మద్దతు పలికారు. ఈ మేరకు రెండవ వైస్ ఎంపీపీగా అనసూయమ్మను ప్రకటిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిపిఓ సుధాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అనసూయమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఎంపీటీసీ , పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళా నాయకురాలు, మాజీ ఎంపీపీ గీత హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలో పేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడమే లక్ష్యంతో పనిచేస్తా మన్నారు. ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ అనసూయమ్మకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేసుకోవడం లక్ష్యంతో తామందరూ కలిసికట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చిత్తూరు వెస్ట్ సిఐ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుప్పంలో వైసిపికి మరో భారీ షాక్

- సస్పెండ్ల నుండి రాజీనామాల వరకు
- సంప్రదింపులకు దూరంగా సమన్వయకర్త
- స్థానిక నాయకత్వమే లోపమా...?

ప్రజాశక్తి -కుప్పం రూరల్ : కుప్పం నియోజకవర్గ పరిదిలో వైసీపీ వరుస ఎదురు దెబ్బలతో బెంబేలెత్తుతోంది. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విజయాన్ని సాధించి, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అప్పటివరకు అధికారం చెలాయించిన వైసిపి నాయకులలో ఆందోళన మొదలయ్యింది. ఆనాటి నుండి రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతూ వస్తోంది. రాష్ట్రంలో చాలామంది ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కూటమి పార్టీలలో చేరడం వైసీపీకి తీరని లోటుగా పలువురు అభిప్రాయపడుతున్నారు. వైసిపి అధికారం కొనసాగిన సమయంలో టిడిపికి కంచుకోటగా ఉన్న కుప్పం నియోజకవర్గంలో సైతం స్థానిక ఎన్నికలలో వైసిపి హవా కొనసాగింది. అయితే అధికారంలో ఉన్న వైసీపీ అప్రజాస్వామికంగా స్థానిక ఎన్నికలలో గెలుపొందడం జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష టిడిపి ఆరోపిస్తూనే ఉండేది. అయితే టిడిపి అధికారం చేపట్టిన అనంతరం కుప్పం నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు టిడిపి తీర్థం పుచ్చుకున్న సంగతి విదితమే. ఈ క్రమంలో జరిగిన రామకుప్పం ఎంపిపి, కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష ఎన్నికలలో వైసిపి వరుస పరాభావాన్ని ఎదుర్కొంది. కుప్పం పాలక సంఘం అధ్యక్ష ఎన్నికలలో వైసిపి తరపున గెలిచిన పలువురు కౌన్సిలర్లు పార్టీ విప్ ను ధిక్కరించారని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త భరత్ కోరినట్టు గతంలో ప్రకటించారు. ఈ క్రమంలోనే కుప్పం పట్టణానికి చెందిన సర్దార్ బాషా, వసనాడు మురళి, చిలెపల్లి రవి, శాంతిపురం జడ్పీటీసీ శ్రీనివాసులు, గత సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నీలా జగదీష్ లు పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఎమ్మెల్సీ భరత్ ప్రకటించారు. ఈ సస్పెండ్ల పర్వం కొనసాగుతున్న వేళ పార్టీలో ఇమడలేమని, ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల అనంతరం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త సామాన్య కార్యకర్తలకు అందుబాటులో లేదని, అధికారం కోల్పోయిన సంవత్సర కాలంలో మూడు నాలుగు సార్లు మాత్రమే భరత్ కుప్పం వచ్చారన్నారు. ఇలాంటి క్రమంలో నమ్ముకున్న పార్టీకి న్యాయం చేయలేక మనస్థాపంతో వైసీపీకి రాజీనామా చేస్తే, మరికొందరు నాయకులు, కార్యకర్తలు పార్టీకి దూరమవుతున్నారని పలువురు వైసిపి అభిమానులు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఇలాంటి క్రమంలో మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీకి చెందిన వైసీపీ వాలంటీర్, కార్యకర్తలు టిడిపిలో చేరడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. టిడిపిలో చేరిన వారిలో మాజీ వాలంటీర్ మురుగేష్, కార్యకర్తలు రాజప్ప, చంద్రప్ప, మురుగేష్ (ఆర్ముగం), రాజా, ఓం శక్తి గురుస్వామి డి. వెంకటేష్ తదితరులు ఉన్నట్టు మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్ తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్వయంగా టిడిపి కండువాలు కప్పి పార్టీకి ఆహ్వానించినట్టు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి తెలిపారు. క్లస్టర్ ఇంచార్జి మహేంద్ర, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, సీనియర్ నాయకులు తిమ్మప్ప, మాజీ సర్పంచ్ దేవేంద్ర, రాము తదితరుల సమక్షంలో టిడిపిలో వైసిపి కార్యకర్తలు చేరడంతో వైసిపి మనుగడపై పలువురు సామాజిక కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే స్థానిక నాయకత్వ లోపం వలనే వైసిపి వరుస పరాభవాలను ఎదుర్కోవడం, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడడం వంటివి జరుగుతున్నాయని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

టిడిపిలో చేరుకున్న వైసిపి నాయకులు

మాట్లాడుతున్న ఎంపిటిసి బాబు

తవణంపల్లిలో రాజకీయ ప్రకంపనలు

వైసీపీ ఎంపీటీసీ బాబు రాజీనామా

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండలంలో రాజకీయంగా సంచలనం సృష్టిస్తూ వైసీపీ ఎంపీటీసీ బాబు తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. మండల వైస్ ఎంపీపీ ఎన్నికల సందర్భంగా జరిగిన పరిణామాలతో తీవ్ర అసంతృప్తికి లోనైన ఆయన తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవోకు అధికారికంగా సమర్పించారు. ఈ సందర్భంగా తవణంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ... పార్టీ కోసం తాను ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేశానని, నిస్వార్థంగా పార్టీకి సేవలు అందించానని గుర్తు చేశారు. అయితే ఈ రోజు జరిగిన మండల స్థాయి ఎన్నికలలో బీసీ వర్గానికి అన్యాయం జరిగిందని, పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని వెల్లడించారు.బీసీ వర్గానికి చెందిన తనకు అన్యాయం జరిగినా పార్టీ పెద్దలు స్పందించకపోవడంతో, నిరవధికంగా పార్టీలో కొనసాగించడం సబబుకాదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తాను తీసుకోబోయే తదుపరి రాజకీయ నిర్ణయం త్వరలో ప్రకటిస్తానని వెల్లడించిన బాబు... తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత కలిగిన ప్రకటన చేస్తానని తెలిపారు. ఈ పరిణామాలు తవణంపల్లి మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఆర్థిక సాయం అందిస్తున్న

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : కుప్పం మండలం దేవరాజపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్డీవో శ్రీనివాసరాజు సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరాజపురం గ్రామానికి చెందిన చిన్నారులు ఆదివారం నాడు గ్రామంలో చోటు చేసుకున్న ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకోవడం బాధాకరమన్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నారుల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, బాధ్యత కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సాయాని ప్రకటించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచనలతో బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయాన్ని అందించడం జరిగిందన్నారు.

టిడిపికి ఓట్లు వేశామని కక్ష సాధింపు

జేసికి బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : టిడిపి ఓట్లు వేశామనే నెపంతో స్థానిక వైసిపికి చెందిన గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ తాగునీటి బోరుకు మోటారు అమర్చకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గంగాధరనెల్లూరు మండలం పాపిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ తిమ్మిరెడ్డిపల్లె బీసీ కాలనీవాసులు ఆరోపించారు. కాలనీవాసులు సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ బీసీ కాలనీలో సుమారు 40 కుటుంబాలు జీవిస్తున్నాయని ఇందులో మెజారిటీ కుటుంబ సభ్యులు ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేశారని ఈ కారణంతో తమకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వ నిధులతో వేసిన బోరుకు మోటారు అమర్చకుండా గ్రామ సర్పంచ్ పార్థసారధిరెడ్డి, ఎంపీటీసీ భారతి, మరికొందరు వైసిపి నాయకులు నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. కాలనీలో ఉన్న చేతి పంపు సైతం మరమ్మతులకు గురికావడంతో వ్యవసాయ పొలాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఇకనైనా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించి గ్రామంలో తాగునీటి బోరుకు మోటారు ఏర్పాటు చేయడంతో పాటు, గ్రామంలోని సర్వే నెంబర్లు 134, 149, 151, 153,156, 158, 161, 174, 176 సర్వే నంబర్లను సర్వే చేయించి ఆక్రమణకు గురైన చెరువు సప్లై ఛానల్‌ను బాగు చేయించాలని కోరారు.

గంగ జాతరకు పెద్దిరెడ్డికి ఆహ్వానం

గంగజాతరకు ఆహ్వానిస్తున్న జగదీశ్వరరెడ్డి

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతల పట్టులో నేడు నిర్వహి స్తున్న గంగ జాతరకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ని రాష్ట్ర వైసిపి మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ఆహ్వా నించారు. సోమ వారం తిరుపతి నగరం లోని మాజీ మంత్రి ఇంటి వద్ద కలిశామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో వైసిపి పార్టీ అభివృద్ధిపై మాట్లాడామని ఆయన వివరించారు.

పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ పరిధిలో నిర్వహించనున్న గంగ జాతర కోసం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. వీధుల్లో పిచ్చి మొక్కలు తొలగించడం చెత్తాచెదారం తొలగించారు. మరమ్మతుకు గురైన వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నామని కార్యదర్శి తెలిపారు.

ఇన్‌చార్జి ఈఓపిఆర్‌డిగా పీఎం చంద్ర

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల ఇన్‌చార్జి ఈ ఓ పిఆర్‌డిగా పీఎం చంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఈవోపీఆర్డీగా విధులు నిర్వహించిన హరిప్రసాద్ రెడ్డి ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తూ రెగ్యులర్ ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. అప్పటి నుండి ఆ పోస్ట్‌కు గంగాధర నెల్లూరు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న పీఎం చంద్ర ఇన్‌చార్జి ఈఓపిఆర్‌డిగా బాధ్యతలు స్వీకరించారు.

మాజీ డిప్యూటీ సీఎం పరామర్శ

రైతు ఆరోగ్యం గురించి తెలుసుకుంటున్న నారాయణస్వామి

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలం లోని పచ్చికాపల్లంకి చెందిన రైతు బోడిరెడ్డి చంద్రా రెడ్డి అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి అక్కడికి వెళ్లి రైతును పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పండ్ల తోట పెంపకాన్ని ప్రోత్సహించాలి

నీటి తొట్టెను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -గుడిపాల: పండ్ల తోట పెంపకాన్ని ప్రోత్సహిం చేందుకు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పథకం సంచాలకులు డాక్టర్ బండారు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సోమవారం గుడిపాల మండలంలో క్షేత్ర సహాయకులతో సమావేశం లో నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం వంద మంది శ్రామికులతో పని చేపట్టాలని, గ్రామాల్లో సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్, పశువుల నీటి తొట్లు, షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన అర్హులైన చిన్న రైతులకు మామిడి, జామ, సపోటా, అలరీ నేరేడు, కొబ్బరి, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్లతోటల పెంచేందుకు ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఆది లక్ష్మాంబాపురం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టెను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసులు, జేఈ మునిరత్నం ,సాంకేతిక సహాయకులు సుందర్, బీఎఫ్టీ చంద్రశేఖర్, సర్పంచ్ గురప్ప నాయుడు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

గంగ జాతరకు ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ పరిధిలో మంగళ బుధవారాలలో నిర్వహించనున్న గంగ జాతరకు సోమల పరిసర ప్రాంతాల గ్రామాలలో ముమ్మర ఏర్పాట్లను గ్రామస్తులు చేపట్టారు. సోమల బస్టాండు నుండి బజారు వీధి, ఎగువ వీధి, శెట్టి వారి వీధి, దిగువ వీధి, పాత అమ్మయ్య వారి వీధి, రామాలయం వీధి ప్రాంతాలలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. గంగమ్మను ప్రతిష్ఠించే శివాలయం వద్ద చలువ పందిళ్ళను వేసి ఈ ప్రాంతాన్ని మొత్తం పరిశుభ్రంగా చేశారు. చల్ల కడవలను గ్రామంలో ఊరేగించగా ప్రజలు పూజలు నిర్వహించి చల్లకడవలలో చల్ల పోశారు.

వైభవంగా అభిషేక పూజలు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లెపల్లిలోని ఆలయంలో ద్రౌపది సమేత ధర్మరాజులకు అభిషేకం పూజలు సోమవారం వైభవంగా నిర్వహించారు. నెల్లెపల్లి మహాభారతం వార్షిక ఉత్సవాల్లో పురస్కరించుకొని శ్రీకారంకొడి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ద్రౌపది సమేత పాండవుల విగ్రహాలకు పట్టు వస్త్రాలు పూలతో అలంకరించి అర్చకులు రమేష్ వేదమంత్రాల నడుమ పూజలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. 16 గ్రామాల్లో సోమవారం పాండవులు విగ్రహాలను ఊరేగించి మహాభారత ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహాభారతం ఉత్సవ నిర్వాహకులు వెంకటరెడ్డి, గంగయ్య మండడి, జయరామిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో తాగునీటి సమస్య రావడం తో ఈనెల 17వ తేదీ 'ప్రజాశక్తి 'లో లక్ష్మీపురంలో దాహం! అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. సమస్యను గుర్తించిన సర్పంచ్ రెడ్డప్ప సోమవారం అదనపు పైపులను తెచ్చి బోరులో దించి నీటిని వదిలారు. బోరులో నుండి నీరు పుష్కలంగా రావడంతో ఓవర్ హెడ్ ట్యాంకు నీటిని పంపిణీ చేసి ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి గ్రామంలోకి నీటిని పైపుల ద్వారా ప్రజలకు అందిస్తామని సర్పంచి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేనక పాల్గొన్నారు.

ఎన్‌వోసి సర్టిఫికెట్ ఇప్పించాలి

కలెక్టర్‌కు కళియంబాకం వాసుల వినతి

ప్రజాశక్తి -విజయపురం: కోసలనగరం సొసైటీ బ్యాంకు నుండి తాము తీసుకున్న లోను వడ్డీతో సహా చెల్లించామని అయినా ఎన్‌ఓసి సర్టిఫికెట్ ఇవ్వలేదని ఆ బ్యాంకుపై కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు కళియంబాకం వాసులు సోమవారం ఫిర్యాదు చేశారు. స్థానిక మండలానికి చెందిన కలియంబాకం గ్రామానికి చెందిన సంగీతారాజు పలు సార్లు విజయపురం మండలంలోని కోసలనగరం సొసైటీ బ్యాంకులో లోను తీసుకున్నారు. సొసైటీ బ్యాంకులో అసల వడ్డీతో సహా తిరిగి చెల్లించామని తెలిపారు. అయినా తమకు ఎన్‌వోసి సర్టిఫికెట్ ఇవ్వకుండా గతంలో సిఇవోగా వున్న మురగయ్య దగ్గర పూర్తి డబ్బులు కట్టామని, అయినా ఐదు సార్లు బ్యాంకు చుట్టు తిప్పించుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. అటెండర్‌గా పనిచేస్తున్న, సిబ్బందికి ఐదు వేలు రూపాయలు ఇచ్చామని తెలిపారు. గతంలో సీఈఓ గా పనిచేస్తున్న మురగయ్యకి పదివేలు రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. దీన్ని ప్రశ్నిస్తే పోలీసు స్టేషన్‌లోకేసు పెట్టిస్తామని భయభ్రాంతుల్ని చేస్తున్నారన్నారు. తమకు వెంటనే ఎన్‌వోసి సర్టిఫికెట్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

పలమనేరులో భారీ వర్షాలు

చెరువుల మొరవలు పారుతున్న నీరు

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరులో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం నక్కపల్లి పెద్ద చెరువు ,పెంట చెరువు, కొత్తచెరువు లు మొరవలు పారుతున్నాయి. ఇంకా రెండు రోజులు ఇలానే వర్షాలు పడితే అన్ని చెరువులు మొరవ ఎత్తే అవకాశం వుంది. చెరువులు నిండి మొరవలు పోతున్న కారణంగా స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమకింకా నీటి సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి సమీపంలోని గౌను చెరువు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు చేరి వెలుపలకు ప్రవహిస్తోంది. నీటి ప్రవాహానికి రైతులు ఆనంద వ్యక్తం చేశారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీవో హరిప్రసాద్

ప్రజాశక్తి-తవణంపల్లి: మండల ఎంపీడీవోగా టి హరిప్రసాద్ రెడ్డి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన పెనగలూరు మండలంలో ఎంపీడీవోగా పని చేశారు. వైఎస్సార్ జిల్లా కడప నుండి బదిలీపై వచ్చిన ఆయన మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో అర్జున తపస్సు

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కొత్తపల్లి మిట్టలో వెలసిన ద్రౌపది ధర్మరాజుల ఆలయ ఆధ్వర్యంలో మహాభారత యజ్ఞం నిర్వ హణలో భాగంగా సోమవారం అర్జున తపస్సు వేడుకగా నిర్వహించారు. ఉభయదారులుగా 48 బసవిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ (బాబు), సతీష్, రమణ కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించారు. 49 కొత్తపల్లి మిట్ట, కొటార్లపల్లి, బసవిరెడ్డిపల్లి చుట్టు పక్కల గ్రామం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు ఆలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్జున వేషధారి పద్యాలు పాడుతూ తపస్సు మాను ఎక్కారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం భాగవతార్ సుమతి ద్రౌపది మాన సంరక్షణ సన్నివేశం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

కనువిందుగా వేణుగోపాలుని ధ్వజారోహణం

ప్రజాశక్తి -కార్వేటినగరం: రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణు గోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం వేడుకగా ధ్వజారో హణం నిర్వ హిం చారు. ఉదయం ఐదు గంటలకు స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలి నిత్యకైంకర్యాలు, అభిషేకం, శుద్ధి, తోమాల, అర్చన, పుణ్యాహ వచనాలతో ప్రారంభించారు. తొలి గంటలో నైవేద్యం 6 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుడు సర్వసైన్యాధ్యక్షుడు విశ్వక్సేనుడుతో కలసి మాడవీధులలో ఊరేగింపునకు బయలుదేరారు. లోకకళ్యాణంకోసం నిర్వ హిస్తున్న బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా నిర్వహించడానికి విశ్వక్సేనుడు అష్ట దిక్పా లకులను ఆహ్వానించి ఆలయ మాడవీధులలో నిర్వహించే కార్యక్రమాన్ని కంకణ భట్టర్ తరుణ్ కుమార్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, ఆలయాధికారులు సురేష్‌కుమార్, శరాబ్ బాబు, సురేష్ కంకణభట్టర్ తరుణ్‌కుమార్ వేద పండితులు, టీటీడీ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ద్రౌపది ధర్మరాజుల ఆలయ అభివృద్ధికి కృషి

చిత్తూరు వైసిపి ఇన్‌చార్జ్ ఎంసి విజయానంద రెడ్డి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి గ్రామంలోని ద్రౌపది సమేత ధర్మరాజుల వారి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి ఎంసీ విజయానంద రెడ్డి అన్నారు. సోమవారం ఆలయంలోని అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, అభిమానులు మంగళ వాయిద్యాలతో సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. ధర్మరాజు ద్రౌపది సమేత ధర్మరాజుల వారి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ సంప్రదాయంతో ఆలయ అర్చకులు ఎం సి విజయానంద రెడ్డిని సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం హరికథను ఆలకిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం అభివృద్ధికి కృషి చేశానని ఆలయ నిర్మాణంలో సహకారాన్ని అందించినట్లు తెలిపారు. మహాభారత ఉత్సవాల్లో తాంబూలంతో నిర్వహిస్తు న్నట్లు ఈయన ఆలయానికి చేసిన సేవలను ఆలయ ధర్మకర్త నాగరాజు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైస్ ప్రెసిడెంట్ సుందరం మాజీ సర్పంచ్ విజయబాబు గోవింద్ రెడ్డి స్వైలారెడ్డి సుధాకర్ కోటిరెడ్డి బాబు మేఘనాదం సోమశేఖర్ సతీష్ రమణ పండయ్య శ్యాము , నాగరాజు నాయుడు, దేవరాజు రెడ్డి, వజ్రావేల్ రెడ్డి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు త్వరగా పరిష్కరించాలి: తహాశీల్దారు

అర్జీలు స్వీకరిస్తున్న తహాశీల్దారు లోకనాథపిళ్లై

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : అర్జీదారుల సమస్య లు త్వరగా పరిష్కరిం చాలని తహాశీల్దారు లోకనాథపిళ్లై అధికారు లను ఆదేశించారు. మండల కేంద్రం ఎస్ఆర్ పురం తహాశీల్దారు కార్యాలయంలో సోమవా రం స్పందన నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన అర్జీదారులకు త్వరిత గతిన సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దారు లోకనాథ పిళ్లై రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పొజిషన్ సర్టిఫికెట్ 3 , ముటేష న్ 4, భూమి భాగ పరిష్కార కోసం 3, రేషన్ కార్డు సమస్యల పరిష్కారం కోసం 5 అర్జీలతో కలిసి మొత్తం 15 అర్జీలు స్పందనలో వచ్చాయని తహాశీల్దారు పేర్కొన్నారు. అందులో మూడు సమస్యలు అక్కడికక్కడే పరిష్కార మయ్యాయి. మిగిలినవి దశల వారీగా పరిష్కరి స్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి నాయకుల మానవత్వం

- పిడుగుపాటు బాధిత కుటుంబానికి పరామర్శ
- నగదు, బియ్యం, వంట సరుకులు అందజేత

బాధిత కుటుంబానికి వంట సరుకులు అందిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి వెదురుకుప్పం: పిడుగుపాటుకు గురై నష్ట పోయిన బాధిత కుటుంబాన్ని వైసిపి నాయకులు సోమవారం పరామర్శించారు. నగదు, బియ్యం, వంట సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారు. వెదురు కుప్పం మండలం కాపు మొండి వెంగనపల్లి పంచాయతీ బండమీద ఇండ్లు గ్రామంలో ఎన్ శ్యామల ఇంటిపై శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా పిడుగు లు పడడంతో ఇల్లు దెబ్బతింది. ఇంట్లో ఉన్న వరి ధాన్యం, బియ్యం, వేరుశనగ కాయలు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు సోమవారం బండమీద ఇండ్లు గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా 10 వేల రూపాయలు ఆర్థిక సాయం, బియ్యం, వంట సామగ్రి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్పందించి పిడుగు పాటుకు గురైన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి చలంపాళ్యం సుకుమార్, జిల్లా వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రహ్మణ్యం, జిల్లా వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు బండి హేమ సుందర్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరకాల కుప్పం రామయ్య, మండల యూత్ లీడర్ బోడి రెడ్డి నరేష్ రెడ్డి, మండల రైతు విభాగం నాయకులు పాత గుంట బొజ్జా రెడ్డి, సంతబయలు సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జయమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సాంకేతిక రంగం అభివృద్ధితో జీవితం సులభం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : సాంకేతిక రంగ అభివృద్ధితోనే జీవితం సులభం అవుతుందని కుప్పం ఇంజిరీంగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఫ్యాకల్టీ డెవలప్ మెంటును ప్రారంభించారు. ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ సాంకేతిక రంగం అభివృద్ధి మన జీవితాన్ని చాలా సులభతరం చేస్తోందని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ గురించి చాలా తక్కువ మందికి తెలుసని, భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానం మన జీవితంలో ఒక భాగం కానుందన్నారు. ఇందుకు సంబంధించి ఎన్నో పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నా యని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత మానవ జీవన విధానంలో పెను మార్పులు చోటుచేసు కుందన్నారు. ఈ కార్యక్ర మాన్ని అధ్యాపకులు సద్వినియోగం చేసుకొని, భవిష్యత్ తరాలకు తగ్గట్టు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీటీ అకాడమీ రీజినల్ మేనేజర్ నగేష్, అకాడమీ టెక్నికల్ శివ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు భాస్కరన్, ఆర్ అండ్ బి విభాగాధిపతి, డాక్టరు కోదండరామయ్య, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి జయకుమార్, వివిధ విభాధిపతులు, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి: ఎంపీడీవో

ట్యాంకు పరిశుభ్రతను పరిశీలిస్తున్న ఎంపిడివో పురుషోత్తం

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలంలోని బ్రాహ్మణ పల్లి పంచాయతీ పరిధిలోని మహేశ్వరపురం ఎస్‌టీ కాలనీలో గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఎంపిడివో పురుషోత్తం సూచించారు. మహేశ్వరపురం ఎస్‌టీ కాలనీలో గృహ నిర్మాణాలు పరిశీలించిన ఎంపిడివో తదుపరి దశ గృహాలను వేగంగా పూర్తి చేయాలని గృహ లబ్ధిదారులకు సూచించారు. అనంతరం బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలోని దిగువ బ్రాహ్మణపల్లి ఓహెచ్ఎస్ ఆర్ ట్యాంక్ క్లీనింగ్‌ని పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లి పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, మొండివెంగన పల్లి పంచాయతీ కార్యదర్శి మునికృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యువరాజ్, స్థానికులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో గెలిచి తీరాలి

- నాయకులు కలిసి పని చేయాలి
- మినీ మహానాడులో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ప్రజాశక్తి -పలమనేరు: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు వందకు వందశాతం గెలిచి తీరాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి మినీ మహానాడు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులనుదేశించి ఆయన మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు నాయకుడు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొనాలని, నాయకులు సమన్వయంతో సమిష్టిగా కలిసి పనిచేసి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని త్వరలో తల్లికి వందనం, ఉచిత బస్సులతో పాటు అంచలంచెలుగా అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే ఎన్ని ఇబ్బందులు ఉన్నా బాబు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజల్లో ఉండాలని నాలుగేళ్ల ప్రజలకు మంచి చేసి నాయకులు బాగుపడాలన్నారు. నామినేటెడ్ పదవులు వచ్చినా రాకపోయినా క్రమశిక్షణతో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేయాలని అటువంటి వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో హంద్రీనీవా లైనింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, ఈఏపీ, ఉపాధి హామీ ద్వారా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈనెల 27,28,29 తేదీలలో కడపలో నిర్వహించే మహానాడును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ జయప్రకాష్ , మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, కుట్టి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాగరాజు రెడ్డిలతో పాటు సీనియర్ నాయకులు ఆర్.వి.బాలాజీ, రామచంద్ర నాయుడు, విజయ భాస్కర్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం గౌడు, చౌడప్ప, చెంగారెడ్డి, ముబారక్, మహిళా నాయకురాళ్ళు శివకుమారి,ప్రమీల, పర్వీన్ చంద్రకళ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పారిశ్రామిక రంగం పరుగులు

మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



ప్రజాశక్తి -శాంతిపురం: ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే పారిశ్రామిక రంగం పరుగులు పెడుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటో మొబైయిల్ రంగంలో ఇసుజు, కియా మోటార్,అపోలో టైర్లు, అశోక్ లేలాండ్, భారతపోర్జ్, హీరో గ్రూపు రాగా,ఐటీ సెల్ ఫోన్ తయారీ రంగం లో ఫాక్స్ కాన్, సెల్ కాన్, ఫ్లెక్స్ ట్రానిక్స్, డిక్సన్, రిలయన్స్, టీసియల్,ఓల్టాస్ వంటి పరిశ్రమలు వచ్చా యన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే బయటి నుంచి పెట్టుబడులు రావాని, సున్నా తో పరిపాలన ప్రారంభించి భాగస్వామ్య సదస్సుల్లో లక్షల కోట్ల విలువైన ఒప్పందాలతో సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ గా వెలుగొందిందన్నారు. 2019-2024 మే వరకు రాష్ట్రంలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిస్టు పరి పాలన మూలంగా పెట్టు బదారులు పొరుగు రాష్ట్రాలకు పారిపో యాయన్నారు. 11 నెలల కాలంలో 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టు బడులకు ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 4,50,934 మంది యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు.

CHANGE OF NAME

I, **ANKIREDDY PRIYA**(Old Name) W/o **Ankireddy Maheswar Reddy,** residing at Door No. 10-58, Anupu Panatoor Village, Nangamangalam Post, Gudipala Mandal, Chittoor District, AP-517132 hereby declare that I have changed my name as **ANKIREDDY PRIYA REDDY** (New Name) for all future purposes.